విశాలాంధ్ర దినపత్రిక

విడి ప్రతి 16 పైసలు

చందా రేట్లు	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెల	రు 4-88	రు 5-20
3 నెలలు	14-60	15-60
6 నెలలు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704372

సంపుటి 23 సంచిక 337 | విజయవాడ 7-3-74 గురువారం | 4 పేజీలు 16 పైసలు

ముఖ వర్చస్సుకు, కంటి భద్రతకు మంచిది
KAMAL KUM-KUM & KAJAL
ఉత్పత్తిదారులు కమల్ ప్రాడక్ట్సు
ముక్తార్, బొంబాయి-14

ఇదీ లోకం

ఆ శుభలేఖ పంపేవాళ్ళు రైల్వే టిక్కెట్లుగూడా పంపితే బాగుండును

ఆనరరీ మెడికల్ ఆఫీసర్లకు స్వస్తి

హైదరాబాదు మార్చి 6

వైద్య సంస్థలలో ఆనరరీ మెడికల్ ఆఫీసర్లను నియమించే పద్ధతిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రద్దుచేసింది. ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తుంది.

ఆనరరీ మెడికల్ ఆఫీసర్లు సీనియర్లు, తమ తమ వృత్తులలో సమర్థులు అయినప్పటికీ వారికి ఆసుపత్రులకు హాజరై, రోగులను చూడ్డం క్రమబద్ధంగా జరగడం లేదు. వారు తమకు లభించిన యీ అవకాశాన్ని తమ వ్యక్తిగత లాభాలకు మాత్రమే పూర్తిగా వినియోగించుకుంటున్నారు.

వీరితో సమానంగాను అంతకంటే ఉన్నతమైన అర్హతలు కలిగి తమ నైపుణ్యాన్ని వినియోగించాలనే ఉత్సాహంకలయువ డాక్టర్లు కాని, సామాన్య ప్రజలు, ప్రత్యేకించి పేద రోగులుకాని యీ విధానం పట్ల సంతోషం వ్యక్తం చేయడంలేదు. ఆనరరీ మెడికల్ ఆఫీసర్లను నియమించే విధానం క్రింద యువ డాక్టర్లు తమ నైపుణ్యాన్ని వినియోగించుకునే అవకాశాలు లభించడంలేదని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించిన మీదట అభిప్రాయపడి, ఈనెల 3 వ తేదీన ఈ ఉత్తరువు జారీచేసింది.

సర్వసాధారణంగా ఆనరరీ మెడికల్ ఆఫీసర్లను నియమించే పద్ధతిని ప్రభుత్వం రద్దుచేసింది.

భద్రాచలంలో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ ప్రతిపాదన

న్యూఢిల్లీ మార్చి 6

ప్రభుత్వరంగంలో భద్రాచలంలో ఒక న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన అందిందని నేడు లోక్‌సభలో పరిశ్రమల అభివృద్ధి స్టేట్‌మంత్రి శ్రీ యం బి రాణా ప్రశ్నోత్తర సమాధానం యిచ్చారు.

రోజుకు ఈ ఫ్యాక్టరీ 250 టన్నుల న్యూస్‌ప్రింట్‌ను ఉత్పత్తి చేస్తుందని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు 40 కోట్లు ఖర్చు కాగలదని ముడిపదార్థాలు ఖాయంగా లభ్యం కాగలవనే అంశాన్ని ధృవీకరించుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మంత్రి చెప్పారు.

యు.పి.లో మరో మంత్రి ప్రమాణ స్వీకారం

లక్నో మార్చి 6

ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ బహుగుణ నాయకత్వాన ఏర్పడిన మంత్రివర్గ సభ్యునిగా శ్రీ పాల్‌గామ్ జైస్వాల్ నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

దీనితో యు పి మంత్రివర్గ సభ్యుల సంఖ్య 17 కి పెరిగింది.

ఆరోగ్య శాఖను ఆయనకు కేటాయించారు.

పుదుచ్చేరిలో అన్నా డి.ఎం.కె. మంత్రివర్గం ప్రమాణస్వీకారం

పుదుచ్చేరి, మార్చి 6

నలుగురు సభ్యులుగల అన్నా డి యం కె మంత్రివర్గం నేటి సాయంత్రం ప్రమాణస్వీకారం చేసింది.

నేటినుండి రాష్ట్రపతి పాలనను రద్దుచేస్తున్నట్లు రాష్ట్రపతి ఉత్తర్వు జారీ అయింది.

రాష్ట్రపతి శ్రీ వి వి గిరి పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా శ్రీ యస్ రామస్వామిని నియమించారని ఆయన సలహాపై మంత్రులుగా శ్రీయుతులు డి రామచంద్ర, వి యం సి వరదాపిళ్ళై యస్ వెంకటస్వామిని నియమించారని కేంద్రం నుండి వర్తమానం అందింది.

రద్దుఅయిన శాసనసభలో శ్రీయుతులు రామస్వామి రామచంద్రన్‌లు మంత్రులుగా వున్నారు. వీరు డి. యం కె కు రాజీనామా చేసి అన్నా డి యం కె లో చేరారు. శ్రీ వరదాపిళ్ళై మాజీ కాంగ్రెస్ మంత్రి ఎన్నికలకు ముందు శ్రీ వెంకటస్వామి స్వతంత్ర అభ్యర్థిగా పనిచేశారు.

ఏకైక పెద్దపార్టీ అయినందువల్లనూ, కమ్యూనిస్టుపార్టీ మద్దతుకూడా వున్నందువల్లనూ అన్నా డి యం కె మంత్రివర్గం ఏర్పాటుకు అనుమతివ్వాలని సిఫారసు చేశానని లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ చెడ్డిలాల్ అంతకుముందు పత్రికలవారికి చెప్పారు.

అన్నా డి యం కె సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలదని విశ్వసిస్తున్నారా అని ప్రశ్నించగా ప్రస్తుత పరిస్థితులు సంతృప్తికరంగా వున్నాయనీ కొద్దిరోజుల తరువాత ప్రారంభమయ్యే బడ్జెటు సమావేశంలో స్థిరత్వం నిరూపించబడుతుందని శ్రీ లాల్ అన్నారు.

నలుగురు సభ్యులుగల మంత్రివర్గం మరొకరి చేరికతో విస్తరించబడుతుందని లెఫ్టినెంట్ గవర్నర్ అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి శ్రీ రామస్వామి జనరల్ అడ్మినిస్ట్రేషన్ హోం ఫైనాన్సు, రెవిన్యూ ప్లానింగ్ శాఖలను శ్రీ రామచంద్రన్ పరిశ్రమలు విద్య సహకార రంగం విద్యుత్ ఆహారం పౌరసరఫరాలు హరిజన మరియు సాంఘిక సంక్షేమం రేవుల శాఖను శ్రీ వరదాపిళ్ళై పబ్లిక్ వర్క్సు టౌన్ ప్లానింగ్ మురికివాడల నిర్మూలన కార్మిక మత్స్య శాఖలు శ్రీ యస్ వెంకటస్వామి స్థానిక పరిపాలన దేవాదాయ ధర్మాదాయ కమ్యూనిటీ డెవలప్‌మెంటు పశు సంవర్థక శాఖలను నిర్వహిస్తారు.

రామస్వామి ఆశాభావం

కమ్యూనిస్టుపార్టీ త్వరలోనే తన ఇద్దరు సభ్యులలో ఒకరిని ప్రభుత్వంలో చేరటానికి నామినేట్ చేయగలదని శ్రీ రామస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రివర్గంలో చేరాలని కమ్యూనిస్టుపార్టీని యిదివరకే ఆహ్వానించివున్నామని ఆయన అన్నారు.

తన ప్రభుత్వం స్థిరమైనదిగా వుండ గలదనీ ఈ నెల మూడవ వారంలో శాసనసభ బడ్జెట్ సమావేశం ప్రారంభ మౌతుందని ఆయన చెప్పారు.

ప్రైవేటు కళాశాలల పరిపాలనా వ్యవహారాలపై

సమగ్ర పరిశీలనకు నిఘా విభాగం

యాజమాన్యాల అసోసియేషన్ మహాసభలో విద్యా మంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

తెనాలి, మార్చి 6

రాష్ట్రంలోని ప్రైవేటు కళాశాలల పరిపాలనా వ్యవహారాలను సమగ్రంగా పరిశీలించటానికి నిఘా విభాగాన్ని ఏర్పాటుచేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి శ్రీ యం వి కృష్ణారావు తెలియజేశారు.

ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ మహాసభను శ్రీకృష్ణారావు నేడిక్కడ ప్రారంభిస్తూ నిఘా విభాగానికి సమర్థుడైన జాయింట్ డైరెక్టరును నియమించడం జరుగుతుందని చెప్పారు.

కొన్ని కళాశాలలు వ్యాపార సరళిలో నిర్వహించబడుతున్నాయని నిఘా విభాగం నివేదిక అందిన తరువాత సక్రమంగా పని చేయని కాలేజీల వ్యవహారాలను సరిదిద్దటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

కొన్ని మిషనరీ కళాశాలలు ప్రజల నుండి సేకరించిన విరాళాలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయని అన్నారు.

విద్యా సంబంధమైన వ్యవహారాలలో నిఘావిభాగం జోక్యం చేసుకోబోదని చెప్పారు.

ప్రజల విరాళాలతో ఏర్పాటు చేయబడిన కళాశాలలకు యజమానులు ధర్మకర్తలుగా వ్యవహరించాలని డొనేషన్లు తీసుకొని సీట్లు యిచ్చేపద్ధతికి స్వస్తిచెప్పాలని అన్నారు. చిన్నచిన్న సమస్యలను యాజమాన్యాలే పరిష్కరించినట్లయితే ప్రభుత్వం జోక్యం చేసుకోవలసిన అవసరం వుండదని చెప్పారు.

అసోసియేషన్ ప్రస్తావించిన సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి విశ్వవిద్యాలయాల యాజమాన్యాల రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని అన్నారు.

వి యస్ ఆర్ కళాశాల కరస్పాండెంటు శ్రీ నన్నపనేని వెంకటరావు అతిథులకు స్వాగతం చెప్పారు. 20 కళాశాలలకు, కొన్ని కళాశాలల్లోని సెక్షన్లకు ప్రభుత్వ ఆర్థిక సహాయం చేయనందువల్ల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేనిస్థితి ఏర్పడుతున్నదని విరాళాలు వసూలు చేయవలసిన దుస్థితి ఏర్పడుతున్నదని శ్రీ వెంకటరావు అన్నారు.

అయితే ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని పొందుతున్న కళాశాలలు కూడా యిటువంటి పద్ధతులనే అవలంబిస్తున్నాయని వస్తున్న వార్తలు చాలా విచారకరంగా వున్నాయని

(మిగతా 2 వ పేజీలో)

ప్రజల బాధల్ని పెంచే పాలక పార్టీ విధానాలు

మోత్కూరులో శ్రీ తమ్మారెడ్డి నిశిత విమర్శ

మోత్కూరు మార్చి 6

కాంగ్రెసు ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాల ఫలితంగా, రోజురోజుకు దుర్భరమౌతున్న ప్రజల జీవితాలకు రాష్ట్రంలో జరుగనున్న ఉపఎన్నికలు వాక పరీక్షలాంటివని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ ఉద్ఘాటించారు.

రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలో రాబోవు వుప ఎన్నిక సందర్భంగా ఏర్పాటైన తాలూకా కమ్యూనిస్టుసమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ తమ్మారెడ్డి ప్రసంగిం

(మిగతా 3 వ పేజీలో

హిందూమహాసముద్రం పేరుమార్పుపై అమెరికా రాయబారి ప్రకటన

లోక్‌సభలో శ్రీ స్వరణ్‌సింగ్ అభ్యంతరం

న్యూఢిల్లీ మార్చి 6 రిపోర్టు

హిందూమహాసముద్రం పేరును మడగాస్కర్ సముద్రంగా మార్చాలని అమెరికా రాయబారి డెనియల్ మోయినిహాన్ చేసిన సూచనపట్ల విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్ సభలో తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు.

భౌగోళిక వస్తుస్థితి ఆధారంగా పెట్టిన పేరును మార్చే ప్రయత్నానికి అతనెవరు ఇది అమెరికా ప్రభుత్వం ఇదా రాయబారి యిచ్చిన కానుకకాదు అని ఆయన వివ

డీగోగార్షియా దీవి భారత తీర ప్రాంతానికి 7000 కిలో మీటర్లు ఎక్కువ దూరంలో వున్న అమెరికను చాలా ముఖ్యమైన ఇతీవ్రత మద్రాసులో అమెరికా రాయబారిచేసిన ప్రకటన అసమర్థనీయమైనదని శ్రీ సింగ్ స్పష్టీకరించినాడు.

రాయబారి చేసిన ప్రకటన కత్యవచ్యం అని ఆయనను ఆవాంఛనీయ వ్యక్తిగా ప్రకటించి దేశం విడిచివెళ్ళిపోవాలని తెలియజేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యోగింద్రరూ డిమాండ్ చేయగా మంత్రి పై అభిప్రాయం వెలిబుచ్చారు.

భారతదేశం స్వేచ్ఛా సమాజం అమెరికా రాయబారి తన అభిప్రాయం చెప్పుకున్నాడు మనకు అమోదయోగ్యం కాకపోయినప్పటికీ అతనలా చెప్పుకోవచ్చు అలాగే అమెరికా ప్రభుత్వానికి నచ్చని అభిప్రాయాలను మన రాయబారి అక్కడ వెల్లడించవచ్చు నన్నదు పై అభిప్రాయాన్ని ఈ విధంగానే అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు.

వేరుశనగ తరలింపుపై గుజరాత్‌లో నిషేధం

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ మార్చి 6

ధాన్యతైలాల వనస్పతి ధరలు విపరీతంగా పెరిగిపోయినదృష్ట్యా గుజరాత్ పాత మంత్రివర్గం గుజరాత్‌నుండి వేరుశనగ కాయలు నూనె తరలింపుపై నిషేధం విధించిందని వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలి అహ్మద్ నేడు రాజ్యసభలో చెప్పారు.

1973 వ సంవత్సరంలో వేరుశనగపంట దిగాలువున్నప్పటికీ వనస్పతి ధరలు విపరీతంగా పెరిగిపోయినందుకు బజారులో లభించకుండా పోయినందుకు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు దొంగనిలవదారులు బ్లాక్‌మార్కెట్‌దారులపై తీవ్ర చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

గుజరాత్ నుండి నూనెను బయటకు తీసుకువెళ్ళడానికి అనుమతి నిరాకరిస్తూ గుజరాత్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పుడు తాను అప్పటి ముఖ్యమంత్రితో చర్చించినట్లు ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం వనస్పతి ఉత్పత్తిలో అవసరమైన విత్తనాలు వినియోగించేందుకు ప్రభుత్వం అనుమతించవని రాజ్యసభలో అహమ్మద్ హామీ యిచ్చారు.

గత సంవత్సరం వేరుశనగ పంట తక్కువగా వున్నందున అవసరమైన విత్తనాల వినియోగానికి అనుమతించామని శ్రీ అమ్‌జద్ అలి ప్రశ్నకు శ్రీ అహ్మద్ సమాధానం చెప్పారు. ఈ సంవత్సరం వేరుశనగ పంట 50 లక్షల టన్నులవరకూ వుండ వచ్చునని భావిస్తున్నట్లు చెప్పారు.

వేరుశనగ ధరలు పెరిగిపోడానికి చట్టా వ్యాపారం దొంగనిలవా దొంగలవలు దేశంలో అనేక ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి కోత కారణాలని అన్నారు.

ప్రింటింగ్ పేపరు కొరతపట్ల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 6

ప్రింటింగ్ పేపరు కొరత అధికరంపట్ల నేడు లోక్‌సభలో చాలామంది సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

తత్ఫలితంగా పాఠ్యపుస్తకాల ప్రచురణలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని వారు ఫిర్యాదు చేశారు.

జాతీయం చేయబడిన పాఠ్య పుస్తకాలను ప్రచురించే వారికి, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్‌లు తయారుచేసేవారికి తెల్లకాగితం టన్ను ధరను రు 3 500 నుండి రు 2 750 లకు తగ్గించి అమ్మటం జరుగుతుందని పరిశ్రమల అభివృద్ధిమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం సభకు చెప్పారు.

న్యూస్‌ప్రింట్ అవసరాలు

సంవత్సరానికి మనకు న్యూస్‌ప్రింట్ డిమాండ్ 2 4 లక్షల టన్నులవరకు వున్నదని యిందులో 40 వేల టన్నులు దేశవాళీ ఉత్పత్తి జరుగుతున్నదని లోక్‌సభకు సమర్పించిన సమాధానంలో వుంది.

13 వ బ్లాక్ వద్ద పొలాలకు నీరు

చీఫ్ ఇంజనీర్‌కు రైతుల విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 6

నాగార్జునసాగర్ ఎడమకాల్వ 13 వ బ్లాక్ చింటిప్యాల వద్దగల పొలాలకు ఒక నెల రోజులనుండి నీటి సరఫరాలను నిలిపివేసి పొలాలను ఎండబెట్టిన అధికారుల వైఖరిపై శ్రీ కె ఎల్ మహేంద్ర (శాసనమండలి సభ్యులు) బి దర్మబిక్షం నాయకత్వాన సదాక ప్రజలు వచ్చి చీఫ్ ఇంజనీర్ కెరాల్స్) కు తెలియపరిచింది.

యస్ ఇ నుండి వివరాలను తెలుసుకుని వెంటనే నీరు విడుదల చేయవలసిందిగా ఆర్డర్లను పంపిస్తామని హామీ యిచ్చారు.

ట్రాక్టర్‌తో బస్సు ఢీ

ఇరువురు మృతి

విశాఖపట్టణం మార్చి 5

గతరాత్రి ఇక్కడ ఏర్‌పోర్టు ప్రాంతంలో జరిగిన బస్సు ప్రమాదంలో ఇరువురు మరణించారు.

ఇనుపదిమ్మలు మోసుకొస్తున్న ట్రాక్టరును బస్సు ఢీ కొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. చనిపోయిన వారిద్దరూ భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసెల్స్ కంపెనీ ఉద్యోగులు.

ఒరిస్సాలో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పాటు

నందినీ శతపథి నాయకత్వాన

భువనేశ్వర్ మార్చి 6

శ్రీమతి నందినీ శతపథి నాయకత్వాన 18 మంది సభ్యులుగల కాంగ్రెస్ మంత్రివర్గం రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేసింది.

గవర్నర్ శ్రీ బి డి జెట్టి మొదట శ్రీమతి శతపథితోనూ ఆతరువాత బదుగురు క్యాబినెట్ మంత్రులు తొమ్మిదిమంది స్టేట్ మంత్రులు ముగ్గురు డిప్యూటీ మంత్రులతోనూ ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి కొత్తగా ఎన్నికైన సభ్యులూ, పౌర సైనిక అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

గతంలో ఎనిమిదిన్నర నెలపాటు అధికారంలోవున్న శ్రీమతి శతపథి మంత్రివర్గం పార్టీ ఫిరాయింపుల ప్రారంభమవటంతో అధికారం కోల్పోయి తిరిగి సరిగ్గా ఒక సంవత్సరం బదులోజుల తరువాత అధికారాన్ని స్వీకరించారు.

ఈ క్రింది మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు.

క్యాబినెట్ మంత్రులు: శ్రీమతి నందిని శతపథి, శ్రీయుతులు వినాయక్ ఆచార్య బంకాబిహారీదాస్, శ్రీ వల్లభ్ పాణిగ్రాహి జాదూనాథ్‌దాస్ మహాపాత్ర లక్ష్మణ్‌మల్లిక్

స్టేట్‌మంత్రులు శ్రీయుతులు మోహన్ నాయక్ సోమనాథరథ్ రామచంద్రఉల్కా బ్రహ్మానందబిశాల్, దిబియాశరణ్ శేఖర్ దేవ్



కృపాసింధుభోయ్ బిహారీ బాలేర్‌సింగ్ మనమోహన్ శరణ్ లెంక, భాయిరథ్ గోమాంగో

డిప్యూటీ మంత్రులు శ్రీయుతులు జగన్నాథ్ పట్నాయక్, షేక్ మత్లబ్ అలి కొరియా మజీహ్

ముతక ధాన్యంపై రవాణా ఆంక్షలు రద్దు

న్యూఢిల్లీ మార్చి 6

ముతక ధాన్యాల రవాణాపై వున్న అన్ని ఆంక్షలను రద్దు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

దేశంలో ఆహార పరిస్థితిని సమీక్షించిన తర్వాత వెంటనే ఎటువంటి ఆంక్షలు లేకుండా ముతక ధాన్యాల రవాణాకు అనుమతివ్వాలనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చిందన్నారు.

ముతక ధాన్యాల సేకరణ విధానాన్ని పరిశీలించిన తర్వాత యీసంవత్సరం ఆఖరి చివరిలో రవాణాపై ఆంక్షలను సడలించటం జరిగిందని తెల్పారు.

రాష్ట్రంలోపల రవాణాపై ఆంక్షలను సడలించాలని అప్పుడే రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన చేసిందన్నారు.

ఇటువంటి ప్రకటననే రాజ్యసభలో వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఏ పి షిండే చేశారు.

భూవసతుల సత్వర పంపిణీకి చర్యలు

శ్రీమతి శతపథి ప్రకటన

భువనేశ్వర్ మార్చి 6

తన ప్రభుత్వం భూవసతులను కాలయాపన చేయకుండా అమలుపరుస్తుందని, భూములులేని వారికి వీటిని వెంటనే పంపిణీ చేయటానికి యంత్రాంగాన్ని రూపొందిస్తుందని ముఖ్య మంత్రి శ్రీమతి నందిని శతపథి ప్రమాణ స్వీకారంచేసిన వెంటనే ఒక పత్రికా ప్రకటన చేశారు.

నీటిపారుదల, గ్రామీణ విద్యుదీకరణ పట్ల ముఖ్యం కేంద్రీకరించి పనిచేయటం జరుగుతుందని ఆమె అన్నారు.

3 వ వారం

వీనస్ కంబైన్స్

మంచివాడు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: టి. గోవిందరాజన్
సంగీతం: కె. వి. మహదేవన్
మాటలు: ఆచార్య ఆత్రేయ

నవయుగ

నార్త్ ఇండియా: శ్రీవెంకటలక్ష్మి పిక్చర్స్ (బహదూర్)

VEEKAY

10-3-74 న తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ మొగల్రాజపురంలోని మధుగార్డెన్సునందు ఘంటసాల అంత్యాక్షరి పాటల పోటీలు జరుగును తాళజ్ఞానము స్వరజ్ఞానము వున్నవారుమాత్రమే పాల్గొనవలెను ఈ నెల 8 9 తేదీలలో ఎన్నిక చేయబడినవారు మాత్రమే ఈ పోటీకి అర్హులు

ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

విశాలాంధ్ర

1974 మార్చి 7 గురువారం

భారత - బల్గేరియాలు

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస సంకెళ్ళను భారతీయులు ఛేదించుతున్న పోరాట తుది దశలోనే ఫాసిజంను పెకలించే పోరాటంలో ఫాదర్‌లాండ్ ఫ్రంట్ నాయకత్వాన బల్గేరియా ప్రజలు అద్భుత సాహసాన్ని ప్రదర్శించి ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించారు. బల్గేరియా మహా నాయకుడు డిమిట్రోవ్, లీప్జిగ్ విచారణలో ఫాసిజంను ఎండగడుతూ చేసిన గంభీరోపన్యాసాలు అనాటి భారతీయ యువతరంపై పెద్ద ప్రభావాన్ని కల్గించాయి. ఫాసిజం వ్యతిరేక ప్రపంచ శక్తులకు ప్రతీకగా నిలచిన కామ్రేడ్ డిమిట్రోవ్, ఆయన మాతృదేశం బల్గేరియా నాటినుంచీ భారతీయుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించాయనటంలో అతిశయోక్తి లేదు.

భారతీయులపట్ల ముఖ్యంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వారు జరుపుతున్న మహత్తర పోరాటంపట్ల డిమిట్రోవ్ ప్రదర్శించిన ఆసక్తి సంఘీభావం ఈ సందర్భంలో ప్రస్తావించటం అనుచితమేమీ కాదు.

27 సంవత్సరాల కాలం ఒక దేశ చరిత్రలో స్వల్ప కాలమే కాని బల్గేరియా ఈ కాలంలో అన్ని రంగాలలో సాధించిన అభివృద్ధి అద్భుతం. విప్లవానికి ముందు బల్గేరియాలో చెప్పుకోదగిన పెద్ద పరిశ్రమ ఒక్కటీ లేదు. వ్యవసాయం వెనుకబడి ఉండేది. నేడు బల్గేరియా అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి సాధించి సోషలిజాన్ని పరిపూర్తిచేసే దశలో ముందుకు సాగుతున్నది.

భారత - బల్గేరియాలు నేడు చేసుకున్న ఒప్పందాల ననుసరించి ట్రాక్టర్ల నిర్మాణంలో, గనులు, ముడిపదార్థాల ప్రత్యేక యంత్రాలు, వ్యవసాయ పరికరాలు వగైరా భారత్‌కు బల్గేరియా సహాయం చేస్తుంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్పిడి చేసుకుంటారు. ఈ ఒప్పందాలు ఉభయ దేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత విస్తృతి చేయనున్నాయనటంలో సందేహం లేదు.

బల్గేరియా ప్రధాని టోడొరోవ్, ప్రధాని ఇందిరాగాంధీల సాగిన చర్చలలో ప్రపంచశాంతి, ముఖ్యంగా ఆసియా [illegible] ఉద్రిక్తత సడలింపు ప్రధానాంశాలుగా ఉన్నవి. యూరప్‌లో సాధించబడిన ఉద్రిక్తత సడలింపు [illegible] సాధించవలసివుంది. వియత్నాంలో శాంతి [illegible] ఒప్పందం కుదిరినా, పశ్చిమాసియాలో శాంతి [illegible] ఈ దశలో పురోగమిస్తున్నాయి సూచిస్తున్నాయి. అయితే ఇదేకాలంలో హిందూమహాసముద్రంలో డిగోగార్షియాలో అమెరికా సైనిక స్థావరాల నిర్మాణం, సామ్రాజ్యవాదుల కుతంత్రాలు. దీనికి ప్రధాన ప్రతిబంధకంగా ఉన్నవనేది వాస్తవం. ఈ విషయాన్నే ప్రధాని ఇందిరాగాంధి నొక్కి చెప్పారు. అయితే బల్గేరియా ప్రధాని టోడొరోవ్ స్పష్టీకరించినట్టుగా ఆకాశంలో కమ్ముకున్న కారుమేఘాలను ఉద్రిక్తత సడలింపు వాయువులు పారద్రోలటం శాంతి, సంఘీభావం, సహకారం వర్ధిల్లే దశకు శాంతికాముక దేశాలు పయనించటం తిరుగులేదన్నది వాస్తవం.

ఫిబ్రవరి నెలలో బియ్యం స్వాధీనం

నెల్లూరు యాంటీ స్మగ్లింగ్ స్క్వాడ్‌చే

నెల్లూరు మార్చి 5

ఫిబ్రవరి నెలలో నెల్లూరు యాంటీ స్మగ్లింగ్ స్క్వాడ్ [illegible] బియ్యాన్ని పక్కదారి అక్రమంగా రవాణా చేస్తున్న లారీలు పట్టుకొన్నారు. వాటి వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

[illegible] కర్నాటక రాష్ట్రం [illegible] 40 బస్తాల [illegible] లారీని [illegible] స్వాధీనం చేసుకోవటం జరిగింది. [illegible] రు 8000

7వ తేదీన 40 బస్తాలను రవాణా చేస్తున్న ఒక లారీని 101 బస్తాల వడ్లు తీసుకెళ్తున్న మరో లారీని [illegible] గ్రామంవద్ద స్వాధీనం చేసుకొని [illegible] చేయటం జరిగింది [illegible] రు 8000

నెల్లూరునుండి [illegible] 80 బస్తాల వడ్లతో 22వ తేదీన [illegible] లారీని [illegible] పట్టుకోవటం జరిగింది. విలువ రు 18 [illegible] వుంటుంది

అదే రోజు [illegible] గ్రామంవద్ద [illegible] లారీలో 130 బస్తాల [illegible] లారీలను పట్టుకోవటం జరిగింది వడ్ల విలువ రు 17061 వుంటుంది

ఈ విధంగా రు 1000 విలువ గల బియ్యం రు 17611 విలువ గల వడ్లు [illegible] స్వాధీనం చేసుకోవటం జరిగింది

14వ తేదీన [illegible] 100 బస్తాల [illegible] లారీని స్వాధీనం చేసుకోవటం జరిగింది. [illegible] రు 800 వుంటుంది

[illegible] 10 బస్తాల [illegible]

బస్సుక్రింద బాలిక మృతి

— గూడూరులో

గూడూరు మార్చి 6

నెల్లూరుజిల్లా గూడూరులో ఈనెల 4వ తేదీ ఉదయం వెంకటగిరి - బాలిరెడ్డిపాలెం (6811) బస్సు క్రిందపడి మునెమ్మ అనే 10 సంవత్సరాల బాలిక చనిపోయింది.

ఆ బాలిక గంగులపూడి మునుస్వామి కుమార్తె. గూడూరు ఎస్‌ఐ పోలీసులు కేసు రిజిష్టరు చేశారు.

గూడూరులో నాటక, నాటిక పోటీలు

గూడూరు మార్చి 5

నెల్లూరుజిల్లా గూడూరులో సంస్కృతి సమ్మేళనం 21వ వార్షికోత్సవం సందర్భంగా మేనెల 2 నాటికి నాటక నాటిక ఏకపాత్రాభినయ పోటీలు జరుగుతాయి.

నాటకం ఉత్తమ [illegible] రు 300 ఉత్తమ నాటికకు రు 200 [illegible] [illegible] 31వ తేదీలోగా [illegible] కార్యదర్శి రాజవీధి గూడూరు నెల్లూరుజిల్లాకు పంపవలెను

[illegible] స్వాధీనం చేసుకున్నారు. [illegible] విలువ 1400 వుంటుంది. [illegible] 44 బస్తాల [illegible] [illegible] జరిగింది [illegible] రు 8000 వుంటుంది

2వ తేదీన [illegible] రు 6300 విలువ [illegible] బస్తాల [illegible] లారీని స్వాధీనం చేసుకున్నారు [illegible] రు 1710 వుంటుంది

కడపజిల్లాలో రు. 100 కోట్లతో భారీ పరిశ్రమ

ముఖ్యమంత్రి హాజరైన జిల్లా పరిషత్ సమావేశంలో శ్రీ ఈశ్వరరెడ్డి డిమాండ్

కడప, మార్చి 6

కడప జిల్లాలో అక్కడ [illegible] ఎరువులపై [illegible] పెట్టుబడి [illegible] రాయలసీమ [illegible] వెనుకబడిన [illegible] రాతేందుకు కడప జిల్లాలో రు 100 కోట్ల వ్యయంతో ఒక [illegible] భారీ పరిశ్రమను నెలకొల్పాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రధాన అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ సమావేశంలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు.

ఫిబ్రవరి 27న జరిగిన యీ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ [illegible] సూర్యనారాయణరెడ్డి ముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

అందులో కృష్ణ సిటీసి మైలవరానికి [illegible] 4వ ప్రణాళికలో చేపట్టిన [illegible] పూర్తి చేయాలని, [illegible] పాపాఘ్ని నదిపై కొండాపురంవద్ద చిత్రావతి నదిపై [illegible] గుండ్లకమ్మ [illegible] పల్లెవద్ద కుందునదికి [illegible] నిర్మించాలని [illegible] పెట్టుబడి [illegible] 92 లక్షల [illegible] అన్ని గ్రామాలకు విద్యుత్ అందించాలనికోరారు.

అధికార్లు అనధికార్లు హాజరైన యీ సమావేశంలో పార్లమెంటుసభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి శాసనసభ్యులు శ్రీ ఆర్ [illegible] రెడ్డి ఎమ్ ఎ నాగిరెడ్డి [illegible] పి. బసిరెడ్డి [illegible] మాట్లాడారు.

శ్రీ ఈశ్వరరెడ్డి ప్రసంగం

శ్రీ ఈశ్వరరెడ్డి ప్రసంగిస్తూ వెనుకబడినవారిని [illegible] ముఖ్యమంత్రి వాగ్దానం చేయడంపట్ల హర్షం ప్రకటిస్తూ కృష్ణ నదీ జలాల వివాదం [illegible] ట్రిబ్యునల్ తీర్పువచ్చిన తర్వాత కృష్ణలో మిగిలిన నీటి [illegible] వెంటనే [illegible] చేపట్టాలని [illegible] పిన్నారు. [illegible] ప్రత్యేక [illegible] ఎవ్వరూ కాదనలేరు అన్నారు. [illegible] ప్రస్తావిస్తూ బియ్యం [illegible] ఎంతో మార్పు రావలసివున్నదన్నారు

తర్వాత మాట్లాడిన శాసనసభ్యులు కూడా [illegible] రైతాంగం పడుతున్న ఇబ్బందులను [illegible] వివరించారు

ముఖ్యమంత్రి సమాధానం

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ కృష్ణ [illegible] విషయంలో తాను నోరుమెదపకుండా వుండటమే మంచిదన్నారు [illegible] పెరిగిన ధరల విషయం అంగీకరిస్తూ [illegible] అదుపులోనికి తెచ్చేందుకు [illegible] పంచాయితి సమితులు జిల్లా పరిషత్తులలో [illegible] తీవ్రంగా [illegible] [illegible] సహకరించాలన్నారు

రు. 2 లక్షలు పార్టీ నిధి

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి పిలుపు

ఖమ్మం మార్చి

ఈ సంవత్సరం ఖమ్మంజిల్లా పార్టీ [illegible] నిధి సేకరణకై పార్టీ సభ్యులు, సానుభూతిపరులతోపాటు అన్నివర్గాల ప్రజలు [illegible] కోరుకుంటున్నదని ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి పిలుపునిచ్చింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఫిబ్రవరి 22, 23 వ తేదీలలో ఖమ్మంలోని మార్క్స్ భవనంలో జరిగింది. రాష్ట్ర సమితి నిర్ణయాలను రాష్ట్ర పార్టీ [illegible] శ్రీ [illegible] ప్రసాద్ వివరించారు.

జిల్లా పార్టీ ప్రణాళికను కార్యకలాపాలపై జిల్లాసమితి కార్యదర్శి శ్రీ [illegible] నాగేశ్వరరావు వివరించారు. [illegible] జిల్లాలో 6100 [illegible] చేర్పించడం [illegible] 200 శాఖల నిర్మాణంలో [illegible] గ్రామాలలో [illegible] పూర్తిచేసేందుకు [illegible] ఏర్పాటు చేయాలని అన్నారు

జిల్లా, తాలూకా, శాఖా మహాసభలు

పార్టీ నిధి సేకరణకై జిల్లాలో [illegible] నిర్ణయించింది. మార్చి నెలాఖరు పార్టీ నిధి సమాప్తి పూర్తిచేయాలని [illegible] మహాసభలు [illegible] సభలు జరపాలని, [illegible] జిల్లా మహాసభ జరపాలని నిర్ణయించారు

ఏప్రిల్ 6, 6, 7 తేదీలలో ఖమ్మంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ [illegible] మహాసభలు జయప్రదం చేసేందుకు కార్యక్రమం తీసుకున్నారు.

చిటూరి చిన్నయ్యకు - జోహార్లు

రాజమండ్రి, మార్చి 5

తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గం శ్రీ మేడిశెట్టి సత్తిరాజు అధ్యక్షతన సమావేశమై జిల్లా కమ్యూనిస్టు, వ్యవసాయకార్మిక సంఘనాయకుడు శ్రీ చిట్టూరి చిన్నయ్య మృతికి సంతాపం ప్రకటిస్తూ కొద్ది సేపు మౌనం పాటించి ఆయనకు జోహార్లు అర్పించారు

ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు

జిల్లా కార్యదర్శి శ్రీ [illegible] సూర్యనారాయణ కార్యకలాపాల రిపోర్టిచ్చారు

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు శ్రీ ఎం. ఎ. ఎస్. చక్రవర్తి రాజకీయ పరిస్థితిపై రిపోర్టిచ్చారు

జిల్లాలో సాగుకు లాయకీకాని భూములు, [illegible] భూములు ఆక్రమించినవారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి కృషి

సోవియట్ - ఈజిప్టు సంయుక్త ప్రకటన

కైరో మార్చి 6

పశ్చిమాసియా శాంతి సమస్య [illegible] ఈజిప్టు సోవియట్ యూనియన్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి ఆ సమస్య పరిష్కారానికి అవకాశాలను పరిశీలించేందుకు తీవ్ర కృషి చేస్తాయని సంయుక్త ప్రకటన తెలియజేశారు

సోవియట్ విదేశాంగమంత్రి అంద్రీ గ్రోమికో ఈజిప్టు పర్యటన ముగింపు సందర్భంగా [illegible] ప్రకటనలో పై విధంగా తెలియజేశారు

[illegible] 1968 [illegible] పశ్చిమాసియా సమస్యను న్యాయమైన [illegible] పరిష్కరించేందుకై సర్వతోముఖ [illegible] పరిశీలనకు [illegible] ప్రకటనలో [illegible] పైన తెలిపిన [illegible] తీర్మానాలలో [illegible] [illegible] ప్రకటనలో ఎర్పాటవలసిందని

[illegible] ప్రకటనలో ఏర్పాటైంది.

విల్సన్ ప్రభుత్వంపై లిబరల్ పార్టీ విమర్శ

లండన్, మార్చి 5

బ్రిటన్‌లో హెరాల్డ్ విల్సన్ ఏర్పాటుచేసిన క్రొత్త మంత్రివర్గంపై లిబరల్‌పార్టీ మొదటిసారిగా తీవ్రంగా విమర్శించింది

కనుక ముందు ప్రధాని ఎడ్వర్డ్ హీత్ కన్సర్వేటివ్ పార్టీ ఎన్నికల [illegible] లాగే [illegible] కొలుకుంది [illegible] సాధిస్తున్నట్లు [illegible] 14 మంది [illegible] లిబరల్ పార్టీ [illegible] ప్రకటనచేసినట్లు [illegible] తెలిపింది

ప్రధానంగా ఉద్యోగవర్గాల, [illegible] పై విమర్శ చేశారు

[illegible] ప్రభుత్వం [illegible] ప్రకటనలో తెలిపారు

యూరప్‌లో సోవియట్ సైన్యాల పెంపు

ఇజ్వెస్తియా ఆరోపణల ఖండన

మాస్కో, మార్చి 6

సెంట్రల్ యూరప్‌లో సోవియట్ యూనియన్ సైన్యాలను పెంచుతున్నదని [illegible] ఆరోపణలను ఇజ్వెస్తియా ఖండించింది

సైన్యాల [illegible] పాశ్చాత్య ప్రచారంలో [illegible] సోవియట్ [illegible] మయిత్రిమైత్రిశాలలో ఇజ్వెస్తియా [illegible]

[illegible] ఎలిజవ [illegible] పాశ్చాత్య పత్రికలు [illegible] అనేది [illegible] ఎవరైనా [illegible] కరణ చేస్తున్నారు అది [illegible] యూనియన్ [illegible] రాజ్యాలు కాదు

పశ్చిమ దేశాల కన్నా వార్సా సంధి రాజ్యాలే ఎక్కువ సైన్యాలు ఉపసంహరించు కోవాలనే [illegible] దేశాల [illegible] వాయిదాలు [illegible] ఇజ్వెస్తియా తెలిపింది

1971లో రెండు లక్షల 20వేల సైన్యాలు ఉపసంహరించుకోవాలని 1977నాటికి మొత్తం సైన్యాలలో 1 శాతం తగ్గించుకోవాలని 1977 నాటికి 10 శాతం తగ్గించుకోవాలని సోవియట్ ప్రతిపాదన [illegible] సమానంగా [illegible] ఇజ్వెస్తియా తెలిపింది

ఈ ప్రతిపాదన సహజంగానే సమాన్యంగా దారితీస్తుంది సైనిక సంపత్తి ఇను [illegible] వుంది

సైనిక [illegible] దారులను [illegible] విదారించుకుంటామన్న ఇజ్వెస్తియా ఖండించింది

కాలేజి టీచర్లకు యు. జి. సి. స్కేల్స్ అమలుకై విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 6

విశ్వవిద్యాలయాల కళాశాల టీచర్ల వేతనాల విషయమై యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్ [illegible] అమలుపరచాలని తెలంగాణా ప్రభుత్వ కళాశాల టీచర్ల అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

అసోసియేషన్ జనరల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం చిన్న ముక్కాడ జరిగింది.

యు జి సి సిఫార్సులను వెంటనే అమలు పరచాలని [illegible] కళాశాల టీచర్లలో [illegible] వున్నదని సమావేశం తెలియ చేసింది

[illegible] పెంచుతూ ప్రభుత్వం తీసుకొన్న చర్యలపట్ల హర్షం వెలిబుచ్చుతూ జీవనవ్యయసూచికి అనుగుణ్యంగా ఎప్పటికప్పుడు [illegible] జరిగేందుకు వీలుగా అవసరమైన [illegible] ప్రభుత్వానికి ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు

పన్నాగ [illegible] ప్రభుత్వం వెంటనే తేవాలని రాష్ట్రవిద్యామంత్రి [illegible] వీలుకల్పించేందుకు ఏర్పాటుచేయాలని [illegible] పై సమావేశం హర్షం వెలిబుచ్చింది

రైసుమిల్లులపై దాడులు

హైదరాబాద్ మార్చి 6

గుంటూరు జిల్లా [illegible] లోని ఒక రైసుమిల్లుపై గత [illegible] వారం పౌరసరఫరాల [illegible] ఆకస్మిక దాడి జరిపి [illegible] లేకుండా అన్‌లోడ్ చేస్తున్న రు 21వేల విలువగల 300 బస్తాల వరి ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు

అదేరోజున గుంటూరుజిల్లాలోని [illegible] లో మరో రైసు మిల్లుపై దాడిచేసి రు 14700 విలువగల 245 బస్తాల వరి ధాన్యాన్ని స్వాధీనపరచుకున్నారు

నల్గొండజిల్లా [illegible] రైసుమిల్లుపై 28వ తేదీనాటి [illegible] దాడి [illegible] రు 10180 విలువగల [illegible] స్వాధీనం చేసుకున్నారు

త్వరలో కార్ల ఉత్పత్తి

తిరుపతివద్ద గల [illegible]

తిరుపతి, మార్చి 6

తిరుపతి - [illegible] ఎర్పాటు [illegible] సంస్థ నుండి [illegible] సహాయముతో [illegible] శ్రీ కృష్ణస్వామినాయుడు [illegible] 40 [illegible] నమూనా [illegible] ఆయన వివరించారు

[illegible] మంత్రి శ్రీ జె. వెంగళ [illegible] రూపొందించిన [illegible]

అభివృద్ధి నిరోధకుల సృష్టి "శివసేన"

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు

శ్రీ చంద్రప్పన్ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 6

ప్రగతిశీల కార్మికవర్గం కమ్యూనిస్టుల ప్రభావం పెరుగుదలను [illegible] రాష్ట్రంలోని అభివృద్ధి నిరోధక శక్తులు శివసేనను సృష్టించాయని శ్రీ చంద్రప్పన్ చెప్పారు

బొంబాయిలో అల్పసంఖ్యాక వర్గాలపై శివసేన జరుపుతున్న అత్యాచారాలపై ప్రవేశ పెట్టబడిన సావధాన తీర్మానంపై మాట్లాడుతూ ఆయన పై విధంగా విమర్శించారు

ఉద్యోగాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం [illegible] సమస్యలను గురించి [illegible] శివసేన నాయకుడు బాల్ థాక్రే [illegible] ముఖ్యమంత్రి నాయక్ [illegible] అన్నారు

మహారాష్ట్రనుండి బొంబాయిని విడదీయ [illegible] కేవల [illegible] మిందరేనని ఆయన తెలిపారు

శివసేనపై విచారణ జరిపించవలసిందిగా శ్రీ గోస్వామి (కాం. [illegible]) చేశారు. ఇటీవల జరిగిన అత్యాచారాలలో ఎంతమంది శివ సేన సభ్యులు అరెస్టు చేశారనికూడా ఆయన ప్రశ్నించారు

ఈ సమస్యపై సావధాన తీర్మానాన్ని ప్రవేశపెట్టదలచినట్లు స్పీకర్ శ్రీ జి యస్ [illegible] గోపాలన్‌ను కోరగా, దీనిపై చర్చను వాయిదా వెయ్యవలసిందిగాను [illegible] వ్యతిరేక వైఖరి మాత్రం పంథపిస్తాయని [illegible] సభ్యులు కోరారు

ఈ సమస్యపై [illegible] అల్ప సంఖ్యాక ప్రజలపై ఇంకా దాడులు జరగొచ్చని [illegible] వ్యక్తంచేశారు

ఈ సమస్యపై చర్చ వాయిదా వెయ్యవలసిందిగా శ్రీ ఎస్ ఎ భనర్, శ్రీ వెంకటసుబ్బయ్య, (ఉభయులు కాంగ్రెస్ వారులే) కోరారు. దానిపై ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసు సభ్యులు కూడా గట్టిగా ఉద్యమించి, వ్యతిరేకం తెలిపారు

సభలో యీ సమస్యపై చర్చించే [illegible] శ్రీ ఇంద్రజిత్‌గుప్తా చెప్పారు.

గోపాలన్ ప్రసంగం

శివసేన అత్యాచారాలు భాషా పైనేకాదు ఒకే వ్యతిరేకంగా స్వార్థమే ఉద్దేశించబడిన శివసేన దాని దేశ ఐక్యతనే విచ్ఛిన్నం చెయ్యడానికి ఉద్దేశించబడ్డాయని శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగిస్తూ విమర్శించారు

[illegible] మొత్తం [illegible] దృష్టం వస్తుందని ఆయన హెచ్చరించారు.

భాషా మైనారిటీలకు చెందిన అనేకమంది వ్యక్తులపైన స్వాతంత్ర్యం పైన శివసేన జరిపిన అత్యాచారాలను ఉదహరించి, రాష్ట్ర ప్రభుత్వం [illegible] రక్షణ కల్గచెయ్యడంలేదని వారు భయపడిపోయారని గోపాలన్ తెలిపారు

స్థానికులకు మాత్రమే ఉద్యోగాలివ్వాలి [illegible] కేంద్ర ప్రభుత్వం అపీనర్సను యిస్తుందని శివసేన బెదిరిస్తోందని, ఈ విధమైన అత్యాచారాలను అణచివేస్తామని కేంద్రం హామీ యివ్వాలని ఆయన కోరారు. బొంబాయిలో మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి పార్లమెంటు సభ్యులంతా బొంబాయివచ్చి ఐక్య కృషి జరపవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

దీక్షిత్ సమాధానం

బొంబాయిలోని అల్పసంఖ్యాక భాషావారిపై శివసేన అత్యాచారాలను కేంద్ర ప్రభుత్వం అదుపులో పెట్టి అల్లర్లపరిస్థితి ఇంకా విస్తృతం కాకుండా చూస్తుందని నేడు అందోళన వ్యక్తం చేయబడిన లోక్‌సభలో హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ హామీ యిచ్చారు

సావధాన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి పై విధంగా హామీ యిచ్చారు

బొంబాయిలో అల్పసంఖ్యాక భాషలవారి ప్రాణాలకు ఆస్తులకు కేంద్ర మహారాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించేందుకు ఎలాంటి భయం లేకుండా వారు మామూలు కార్యకలాపాలు కొనసాగించు కోడానికి అవసరమైన పరిస్థితులు సృష్టించేందుకు కృతనిశ్చయంతో వున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. శివసేనను నిషేధించవలసిందిగా చేసిన [illegible] ఏదారం వ్యక్తంచేశారు

అక్కడి పరిస్థితులను పరిశీలించి నివేదిక సమర్పించేందుకై అఖిలపక్ష బృందాన్ని నియమించవలసిందిగా శ్రీ [illegible] (కమ్యూ) చేసిన సూచనను ఆయన వ్యతిరేకత తెలిపారు

ఈ సమస్య పరిష్కారానికి మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన గట్టిగా సమర్థించారు.

మహారాష్ట్రలోని అన్ని ఉద్యోగాలు [illegible] శివసేన ఆందోళన [illegible] హోంమంత్రి వ్యతిరేకత తెలిపారు [illegible] 100 శాతం [illegible] స్థానికులకే ఉద్యోగాలు [illegible] ఇవ్వవలసిందిగా [illegible] ప్రభుత్వసంస్థ పరిశ్రమల అధిపతులను [illegible] ఆదేశాలు పంపించారని [illegible] ప్రభుత్వరంగ సంస్థలలో [illegible] తెలిపారు

ప్రభుత్వరంగ పరిశ్రమలలో 80 శాతం ఉద్యోగాలు మహారాష్ట్ర [illegible] స్థానికులకే [illegible] [illegible]

పెన్నార్ సిరమిక్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

నెల్లూరు, మార్చి 4

ధరలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా రోజుకూలి రు 5 లకు పెంచాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు పెన్నార్ సిరమిక్ ఫ్యాక్టరీ కార్మికులు నేటి ఉదయం సమ్మె ప్రారంభించారు. సమ్మె పూర్తి విజయవంతంగానూ, శాంతియుతంగానూ జరిగింది.

ఆరోగ్యం, ప్రజావిద్య సదస్సు సిఫార్సులు

హైదరాబాద్ మార్చి 3

ఆరోగ్యం ప్రజావిద్యను విశ్వవిద్యాలయాల్లో అభిమాన విషయంగా ప్రారంభించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యాన ఆదివారంతో జరిగిన సదస్సు సిఫార్సు చేసింది

గ్రాడ్యుయేట్ పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో అభిమాన విషయంగా కోర్సులు ప్రారంభించవలసిందిగా సదస్సు విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లకు విజ్ఞప్తి చేసింది

అభిరామి కాటన్ మిల్స్ కార్మికుల విజయం

నెల్లూరు, మార్చి 6

డిప్యూటీ లేబర్ కమీషనర్ సమక్షంలో యీ నెల 1న హైదరాబాదులో మాన్యాల పేటలోని అభిరామి కాటన్ మిల్స్ మేనేజింగ్ డైరెక్టరు, కార్మిక ప్రతినిధుల సమావేశం జరిగింది శ్రీయుతులు వి రామకోటయ్య (యూనియన్ అధ్యక్షులు), కె సుబ్బరామిరెడ్డి (టి వి. మిల్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు) వి గంగాధరరావు (ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ వర్కర్సు పెడరేషన్ అధ్యక్షులు) అభిరామి కాటన్ మిల్స్ కార్మికుల ప్రతినిధులుగా వ్యవహరించారు

ఈ సమావేశం ఫలితంగా లాకౌట్ కాలం 20 రోజులకు [illegible] చెల్లించడానికి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ [illegible] అంగీకరించారు.

ఇల్లెందుతాలూకాలో అగ్నిప్రమాదం

ఇల్లెందు, మార్చి 5

